
## అమ్మానాన్నే నా ప్రపంచం"

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) పార్టీ వ్యవస్థాపకుడు లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో ఇటీవల విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. బాధ్యతారహితమైన ప్రవర్తన కారణంగా తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ను ఆర్జేడీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్లు లాలూ ప్రకటించారు. తేజ్ ప్రతాప్ ఫేస్ బుక్ ఖాతాలో పెట్టిన ఓ ఫొటో వివాదాస్పదం కావడంతో లాలూ ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై తేజ్ ప్రతాప్ తాజాగా స్పందించారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక







సూర్యాపేట | సోమవారం | 2-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:87 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### రణరంగంలా మారిన
## పారిస్ వీధులు...

- ఫ్రాన్స్‌లో పీఎస్‌జీ ఫుట్‌బాల్ క్లబ్ విజయం తర్వాత ఘర్షణలు
- అభిమానుల సంబరాల్లో చెలరేగిన హింస
- ఇద్దరు వ్యక్తులు మృతి, 192 మందికి తీవ్ర గాయాలు
- వాహనాలకు నిప్పు, బస్ షెల్టర్ల ధ్వంసం, దుకాణాల దోపిడీ



### మే నెలలో రూ.2.01 లక్షల కోట్ల
## జీఎస్టీ వసూలు

- గతేడాది మేతో పోలిస్తే 16.4 శాతం వృద్ధి
- నికర జీఎస్టీ ఆదాయంలోనూ 20 శాతానికి పైగా పెరుగుదల
- దేశీయ వసూళ్లలో 13%, దిగుమతులపై 25.7% వృద్ధి




### రేషన్ సిబ్బందిని స్మగ్లర్లు
## అనడం దారుణం

- ఇంటికే సేవలపై చంద్రబాబుకు కక్ష ఎందుకని జగన్ ప్రశ్న
- రేషన్ డోర్ డెలివరీ రద్దుతో పేదలకు మళ్లీ కష్టాలు తప్పవన్న జగన్
- 9,260 రేషన్ వాహనాల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం- మాజీ సీఎం జగన్



### పూర్తి స్థాయి డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన
## హరీశ్ కుమార్ గుప్తా

- నాలుగు నెలలుగా ఇన్ చార్జి డీజీపీగా బాధ్యతలు నిర్వహించిన హరీశ్ కుమార్ గుప్తా
- 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి





### మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి
## చెడ్డపేరొచ్చింది...

- సిద్దిపేట జిల్లా తీగుల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన హరీశ్‌రావు
- అందాల పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు చేశారంటూ ప్రభుత్వంపై విమర్శ
- తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన హరీశ్
- కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఆపేస్తారా అని ప్రశ్న
- ఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ఒట్టేసి మాట తప్పారని ఆరోపణ

హైదరాబాద్,జూన్1,(నిజం చెపుతాం) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యక్రమాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన హరీశ్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శల వర్షం కురిపించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి
## వికేంద్రీకరణ



### రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి

- దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి, భాజపా ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా
- కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి

**హైదరాబాద్:** దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, భాజపా ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.భాజపా రాష్ట్ర కార్యాలయంలో కిషన్రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులకు వర్క్షాప్ నిర్వహించారు నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలన, అంతర్జాతీయ యోగాదినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ, వ్యవసాయానికి కేంద్రం అందిస్తున్న సహాయ సహకారాలు, రాష్ట్రంలో అకాలవర్షాల వల్ల జరిగిన నష్టం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానంగా చర్చ జరిగింది. కిషన్రెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనను వివరించాలని పదాధికారులకు దిశానిర్దేశం చేశారు భారత్ను అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోదీ. లక్ష్యమని తెలిపారు

### దేశవ్యాప్తంగా
## ఎన్ఐఏ తనిఖీలు..

- దేశవ్యాప్తంగా 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు
- ఢిల్లీ, ముంబయి, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, అస్సాం, పశ్చిమ బెంగాల్
- ఆర్థిక పత్రాలు కూడా జాతీయ దర్యాప్తు సంస్థకు స్వాధీనం
- జాతీయ భద్రతకు ముప్పుగా మారే అంశాలు
-- యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా పలువురిని గూఢచర్యం కేసులో దర్యాప్తు బృందాలు అదుపులో





### పోలీసు సేవా పతకాలు ప్రకటించిన
## తెలంగాణ ప్రభుత్వం..





- 11 మందికి శౌర్య పతకం
- రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలు
- 16 మంది మహోన్నత సేవా పతకం

### 10 ఐఈడీ బాంబులను నిర్వీరం చేసిన
## భద్రతా బలగాలు



భద్రాచలం ఛత్తీస్గఢ్లోని నారాయణపూర్ జిల్లాలో 10 ఐఈడీ బాంబులను భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన 10 మందుపాతరలను తొలగించారు.కోహకమేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదాపారా, గుర్కా అటవీప్రాంతంలో మందుపాతలను గుర్తించిన బలగాలు వాటిని వెలికితీశాయి.

### తగ్గిన వాణిజ్య గ్యాస్
## సిలిండర్ ధర..



హైదరాబాద్,జూన్1,(నిజం చెపుతాం) హొటళ్లు, రెస్టారంట్లు సహా వాణిజ్య అవసరాల కోసం వాడే వాణిజ్య సిలిండర్ గ్యాస్ ధరను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తగ్గించాయి. 19 కేజీల ఎల్పీజీ సిలిండర్ ధరను రూ 24 తగ్గించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి. నేటి నుంచి ఈ ధరలు అమల్లోకి రానున్నాయి. అయితే, రాష్ట్రాల వారీగా ఈ తగ్గింపులో మార్పు ఉంటుంది.వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గడం వరుసగా ఇది మూడోసారి ఏప్రిల్లో రూ.41, మేలో రూ.14.50 వరకు వీటి ధరల్ని తగ్గించారు

### జూన్ 10న మావోయిస్టుల
## భారత్ బంద్..



## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం..

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.పోలీసుశాఖలో పనిచేసే గ్రేహౌండ్స్కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మంది మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకం అందుకోనున్నారు. ఇక అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

## జూన్ 10న మావోయిస్టుల భారత్ బంద్..

మొదటిపేజీ తరువాయి..

ఆపరేషన్ కగార్, ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరుతో మావోయిస్టులను తుడిచి పెట్టే పనిలో పడింది కేంద్ర ప్రభుత్వం. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదంపై పోరాటం చేసిన భారత్, ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలిజం పైన అంతర్గత పోరు చేస్తుంది. ఇందులో భాగంగా మావోయిస్టు పార్టీ కీలక నేతలను మట్టు పెడుతోంది.భారత్ బంద్ కు మావోయిస్టుల పిలుపు మావోయిస్టు పార్టీ కీలక నేత నంబాల కేశవరావుతో పాటు పలువురు అగ్రనేతలను ఇప్పటికే భద్రతా బలగాలు ఎన్కౌంటర్ చేశాయి. అయితే ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ నేతలు శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడంతో ప్రస్తుతం మావోయిస్టులపై ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ భారత్ బంద్ కు పిలుపునిచ్చింది. జూన్ 11 నుండి మావోయిస్టు అమరవీరుల స్మారక సభలు మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కు వ్యతిరేకంగా కేశవరావుతో పాటు దళ సభ్యుల మృతికి నిరసనగా జూన్ 10వ తేదీన భారత్ బంద్ నిర్వహించాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. అంతేకాదు జూన్ 11వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు మృతి చెందిన మావోయిస్టు అమరవీరుల స్మారక సభలను నిర్వహించనున్నట్టుగా వెల్లడించింది.ఇప్పటివరకు 540 మందిని పోగొట్టుకున్నాం 2024 నుంచి ఇప్పటివరకు 540 మంది మావోయిస్టులు భద్రతా దళాలు జరిపిన ఎదురు కాల్పుల్లో మృతి చెందారని మావోయిస్టు పార్టీ పేర్కొంది. ఇటీవల తెలంగాణ ఛత్తీస్గఢ్ సరిహద్దు జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో మొత్తం 27 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించింది. తాము శాంతి చర్చలు జరపాలని కోరుతున్నామని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఆపడం లేదని మావోయిస్టు పార్టీ పేర్కొంది.గత రెండు నెలలుగా తాము సంయమనం పాటించామని, కేంద్ర రాష్ట్ర ఫాసిపై వైఖరికి నిరసనగా ప్రస్తుతం జూన్ 10వ తేదీన భారత్ బంద్ కు పిలుపునిస్తున్నట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఈ మేరకు లేఖను విడుదల చేశారు. మరి మావోయిస్టులు ప్రకటించిన ఈ భారత్ బంద్ సక్సెస్ అవుతుందా?

## దేశవ్యాప్తంగా ఎన్ఐఏ తనిఖీలు..




మొదటిపేజీ తరువాయి..

ఇంటర్నెట్ స్క్ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దేశవ్యాప్తంగా 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. వీటిల్లో ఢిల్లీ, ముంబయి, హరియాణా, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, అస్సాం, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి.పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులకు చెందిన నివాస గృహాలు, ఆఫీస్లు వీటిల్లో ఉన్నాయి. ఈ దాడుల సందర్భంగా పలు ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా సీజ్ చేశారు. కొన్ని సున్నితమైన ఆర్థిక పత్రాలు కూడా జాతీయ దర్యాప్తు సంస్థకు దొరికాయి. పాకిస్థాన్ నుంచి గూఢచర్యం రాకెట్ను నడిపిస్తున్న ఆపరేటివ్ల సమాచారాన్ని తెలుసుకోవడానికి వీటిని విశ్లేషిస్తామని అధికారులు వెల్లడించారు గూఢచర్యానికి అవసరమైన ఆర్థిక సహకారాలు వీరి నుంచి అందినట్లు తాము నుమానిస్తున్నామన్నారు.మే 20 తేదీన జాతీయ దర్యాప్తు సంస్థ ఓ వ్యక్తిని అరెస్టు చేసింది. అతడు 2023 నుంచి పాక్కు సున్నితమైన సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నట్లు గుర్తించారు. వీటిల్లో జాతీయ భద్రతకు ముప్పుగా మారే అంశాలు కూడా ఉన్నాయి. అతడికి భారత్లోని పలువురు వ్యక్తుల నుంచి నిధులు అందేవిఇప్పటికి ప్రముఖ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా పలువురిని గూఢచర్యం కేసులో దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. ఈ క్రమంలో కాసం అనే వ్యక్తిని అరెస్టు చేశారు. సున్నితమైన సమాచారాన్ని అతడు పాకిస్థానక్కు చేరవేసినట్లు తెలుస్తోంది.

# మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన అందాల పోటీలపై హరీశ్రావు మండిపడ్డారు. "అందాల పోటీల కోసం ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న మిస్ ఇంగ్లండ్, ఒకరు తనతో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించడం చూశాం. కేవలం విందులు, వినోదాల కోసమే ఈ పోటీలు నిర్వహించారు తప్ప, దీనివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు రావడం మినహా మరే ప్రయోజనం లేదు" అని ఆయన అన్నారు. మూసీ ప్రక్షాళన, 'హైడ్రా' వంటి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికొదిలేసిందని దుయ్యబట్టారు.తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై ఆగ్రహంఉద్యమ సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై హరీశ్రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెస్తానన్న మార్పు? తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన తల్లి విగ్రహాన్ని మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని ప్రశ్నించారు. రాజీవ్ యువశక్తి పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తారా?మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని హరీశ్రావు ఆరోపించారు. "కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఆయన ప్రవేశపెట్టిన రైతు బంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను రద్దు చేస్తారా? ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు, వాటిని తీసేస్తారా? అద్భుతమైన సచివాలయాన్ని నిర్మించారు, దాన్ని కూల్చేస్తారా? హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే, దాన్ని కూడా తొలగిస్తారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విఫలమయ్యారని హరీశ్రావు విమర్శించారు. "దేవుడి మీద ఒట్టేసి మరీ మాట తప్పిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## రేషన్ సిబ్బందిని స్మగ్లర్లు అనడం దారుణమన్న మాజీ సీఎం

మొదటిపేజీ తరువాయి..

వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇంటికే అందుతున్న సేవలపై చంద్రబాబు కక్ష సాధిస్తున్నారని, ముఖ్యంగా రేషన్ డోర్ డెలివరీ విధానాన్ని రద్దు చేసి పేదలకు మళ్లీ కష్టాలు తెస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అంటే మంచి మనసుతో ప్రజల అవస్థలు తీర్చాలి కానీ, వారిని కష్టపెట్టడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.గతంలో రేషన్ కోసం ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలతో పాటు ఇంటివద్దకే నాణ్యమైన బియ్యాన్ని పారదర్శకంగా అందించిందని జగన్ తెలిపారు. ఎండనక, వాననక క్యూలైన్లలో నిలబడే దుస్థితిని, దోపిడీని అరికట్టామని అన్నారు. ఇప్పుడు ఆ విధానాన్ని రద్దు చేయడం ద్వారా పేదలను దోపిడీ చేయడానికి మళ్లీ ద్వారాలు తెరిచినట్టు కాదా? అని చంద్రబాబును ప్రశ్నించారు. "ప్రభుత్వ సేవల డోర్డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా?" అని నిలదీశారు. దేశం కొనియాడిన ఈ విధానాన్ని రద్దుచేసి ఏం సాధిస్తారని మండిపడ్డారు.వైసీపీ హయాంలో ప్రవేశపెట్టిన 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడ్డ దాదాపు 20 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పొట్టకొట్టడం అన్యాయమని జగన్ పేర్కొన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వరదలు, విపత్తు సమయాల్లో కూడా సేవలందించిన ఈ వాహనాలను తొలగించడం సరైనదేనా అని నిలదీశారు. అంతేకాకుండా, ఈ సేవలందించిన వారిని స్మగ్లర్లుగా, మాఫియా ముఠా సభ్యులుగా చంద్రబాబు వ్యాఖ్యానించారని, ఆ వ్యాఖ్యలు ఏమాత్రం సబబుగా లేవని జగన్ విమర్శించారు. "ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా?" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నెలకు రూ.10,000 ఇస్తామంటూ వాలంటీర్లను ఎన్నికల్లో వాడుకుని, అధికారంలోకి వచ్చాక వారిని రోడ్డుమీద నిలబెట్టారని జగన్ ఆరోపించారు. హేతుబద్ధీకరణ పేరుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న 33 వేల శాశ్వత ఉద్యోగాలకు శాశ్వతంగా సమాధి కట్టారని విమర్శించారు. విలేజ్ క్లినిక్లు, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, ఆర్బీకేలు, సచివాలయాలు అన్నింటినీ నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. రేషన్ వాహనాల తొలగింపుతో పేదలకు కష్టాలు మరింత పెరిగాయని, ఆ వాహనాలపై ఆధారపడ్డ 20 వేల మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని, వారికి కనీసం ప్రత్యామ్నాయం కూడా చూపలేదని అన్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాలంటీర్లు, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్లలో తొలగించిన వారితో కలిపి సుమారు 3 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారని జగన్ ఆరోపించారు. ఏడాది పాలనలోనే ఇన్ని లక్షల కుటుంబాల పొట్టకొట్టడం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## పూర్తి స్థాయి డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీశ్ కుమార్ గుప్తా

మొదటిపేజీ తరువాయి..

ఆంధ్రప్రదేశ్ పూర్తి స్థాయి డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తా పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పోలీస్ దళాధిపతిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన హరీశ్ కుమార్ గుప్తా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ పోస్టులో కొనసాగుతూ ఇన్ఛార్జి డీజీపీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన హరీశ్ కుమార్ గుప్తా పదవీ విరమణ తేదీతో సంబంధం లేకుండా పూర్తి స్థాయి డీజీపీగా రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. గత నాలుగు నెలలుగా ఇన్ ఛార్జి డీజీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన పోలీసుశాఖలో తనదైన ముద్ర వేశారు.ఈ ఏడాది జనవరిలో ద్వారకా తిరుమలరావు డీజీపీగా పదవీ విరమణ చేసిన తర్వాత హరీశ్ కుమార్ గుప్తాకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇన్ఛార్జిగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీశ్ కుమార్ గుప్తాను పలువురు సీనియర్ పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో గత ఏడాది మే 6న హరీశ్ కుమార్ గుప్తాను ఎన్నికల సంఘం డీజీపీగా నియమించింది. గత ఏడాది జూన్ 19 వరకు ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియారిటీ ప్రాతిపదికన మొదట ద్వారకా తిరుమలరావుకు డీజీపీగా ప్రభుత్వం అవకాశం కల్పించింది.

## వరుసగా రెండో నెల కూడా రూ.2 లక్షల కోట్లకు పైగా జీఎస్టీ

మొదటిపేజీ తరువాయి..

దేశ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఉత్సాహాన్నిచ్చాయి. మే నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.2.01 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే నెలలో వసూలైన రూ.1.72 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 16.4 శాతం అధికం కావడం గమనార్హం. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నేడు అధికారిక గణాంకాలను విడుదల చేసింది.దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందని, వినియోగ వృద్ధి స్థిరంగా కొనసాగుతోందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది వరుసగా రెండో నెల కావడం విశేషం. ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.2.37 లక్షల కోట్లతో సరికొత్త ఆల్-టైమ్ రికార్డును సృష్టించిన సంగతి తెలిసిందే. మార్చి నెలతో పోలిస్తే అది 13 శాతం పెరుగుదల. ఆర్థిక సంవత్సరం ముగింపు, ఖాతాల సర్దుబాటు వంటి అంశాలు ఏప్రిల్ వసూళ్ల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచాయి. అయితే, మే నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు బలంగా ఉండటం, ఈ వృద్ధి కేవలం సీజనల్ అంశాలకే పరిమితం కాలేదని స్పష్టం చేస్తోంది.రీఫండ్లను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నికర జీఎస్టీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఇది 20 శాతానికి పైగా వృద్ధితో రూ.1.73 లక్షల కోట్లకు చేరింది. వివరాల్లోకి వెళితే, దేశీయ లావాదేవీల ద్వారా వసూలైన జీఎస్టీ 13 శాతం పెరగ్గా, దిగుమతుల ద్వారా వచ్చిన ఆదాయం ఏకంగా 25.7 శాతం పెరిగింది.మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ కూడా స్థిరమైన వృద్ధి సంకేతాలను చూపుతోంది. మే 30న విడుదలైన గణాంకాల ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 6.5 శాతం వృద్ధి లక్ష్యాన్ని దేశం సాధించింది. జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ 7.4 శాతం వృద్ధి చెంది, అంతకుముందున్న మందగమనం నుంచి బలంగా పుంజుకుంది.వృద్ధికి కీలకమైన వినియోగం కూడా ఏడాది కాలంలో మెరుగుపడింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతం వృద్ధి చెందిన వినియోగం మళ్లీ పుంజుకుంది. ఏప్రిల్ నెలలో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి కన్స్యూమర్ డ్యూరబుల్ గూడ్స్ ఉత్పత్తి 6.4 శాతం వృద్ధి చెందింది. మార్చిలో ఇది 6.9 శాతంగా నమోదైంది.గత నెల (ఏప్రిల్)లో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.2.37 లక్షల కోట్లకు చేరాయి. అంతకు ముందు సంవత్సరం ఏప్రిల్లో రూ.2.10 లక్షల కోట్లుగా ఉన్న వసూళ్లతో పోలిస్తే ఇది 12.6 శాతం ఎక్కువ. పెరిగిన ఆర్థిక కార్యకలాపాలు, మెరుగైన పన్ను చెల్లింపుల నిబద్ధత వల్లే ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయని ఒక సీనియర్ అధికారి అప్పట్లో తెలిపారు.

## రణరంగంలా మారిన పారిస్ వీధులు...

మొదటిపేజీ తరువాయి..

ఫ్రాన్స్లో ఛాంపియన్స్ లీగ్ ఫుట్బాల్ మ్యాచ్ విజయోత్సవాలు రక్తసిక్తమయ్యాయి. పారిస్ సెయింట్-జర్మైన్ (పీఎస్జీ) జట్టు గెలుపు తర్వాత అభిమానులు జరుపుకున్న సంబరాలు హింసాత్మకంగా మారి ఇద్దరి ప్రాణాలు తీయగా, వందలాది మంది గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే, ఛాంపియన్స్ లీగ్ పోటీల్లో భాగంగా పీఎస్జీ ఫుట్బాల్ క్లబ్ జట్టు, ఇంటర్ మిలన్ జట్టుపై విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆనందంలో మునిగిపోయిన వేలాది మంది పీఎస్జీ అభిమానులు పారిస్ వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున సంబరాలు ప్రారంభించారు. అయితే, కొద్దిసేపటికే ప్రత్యర్థి జట్ల అభిమానులకు, పీఎస్జీ అభిమానులకు మధ్య మొదలైన వాగ్వాదాలు తీవ్ర ఘర్షణలకు దారితీశాయి. ఈ హింసాత్మక ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు మరణించగా, మరో 192 మంది గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.పారిస్ వీధుల్లో పరిస్థితి అదుపుతప్పడంతో భద్రతా దళాలు తక్షణమే రంగంలోకి దిగాయి. హింసకు పాల్పడుతున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు బాష్పవాయువును ప్రయోగించాల్సి వచ్చింది. నిరసనకారులు పలు వాహనాలకు నిప్పుపెట్టారని, బస్ షెల్టర్లను ధ్వంసం చేశారని అక్కడి వర్గాలు తెలిపాయి. వేలాదిమంది ఆందోళనకారులు స్టోర్లు, దుకాణాల్లోకి బలవంతంగా చొరబడి వస్తువులను దోచుకెళ్లారని, వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై కూడా దాడులకు పాల్పడ్డారని అధికారులు పేర్కొన్నారు.ఫుట్బాల్ అభిమానుల ముసుగులో కొందరు అసాంఘిక శక్తులు కూడా ఈ హింసాకాండలో పాల్గొని, ఈ దారుణాలకు ఒడిగట్టారని అధికారులు తెలిపారు. ఈ ఘర్షణలకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 559 మందిని పోలీసులు అరెస్ట్ చేసి, తదుపరి విచారణ జరుపుతున్నట్లు అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి.

# సీఎం బహిరంగ సభను విజయవంతం చేయగలరు.మాజి ఉపసర్పంచ్ వెంకటేష్



తుర్కపల్లి, జూన్ 01(నిజం చెపుతాం) :ఈనెల ఆరో తారీఖున యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో జరిగే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను ఆలేరు నియోజకవర్గ ప్రజలు అందరూ హాజరయ్యి సభను విజయవంతం చేయాలి అని తిరుమలాపూర్ గ్రామ తాజా మాజి ఉపసర్పంచ్,తుర్కపల్లి మండల్ ఆర్యవైశ్య సహాయ కార్యదర్శి సముద్రాల వెంకటేష్ కోరారు.ఇది మన నియోజకవర్గం ప్రజల బాధ్యత అని,మన ఆలేరు ప్రజల ప్రయోజనం, అభివృద్ధి కోసం మన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య చేస్తున్న కృషి కి కృతజ్ఞత గా మన ప్రజలు అందరు హాజరు అయి విజయ వంతం చేయాలి అని కోరారు.

# తుర్కపల్లి లో ఘనంగా తిరంగా ర్యాలీ




తుర్కపల్లి ,జూన్ 01(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు బిజెపి నాయకులు జాతీయ జెండాను చేత పట్టుకొని దేశభక్తి నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ దిగ్విజయంగా సందర్భంగా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశం శాంతిని కోరే దేశమని, పాకిస్తాన్ తో చేసింది యుద్ధం కాదని ,భారత్ యుద్ధం చేసుంటే ప్రపంచ పటం నుండి పాకిస్తాన్ కనబడకుండా పోయేదని, భారత్ శక్తి ఏందో చూపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ బుల్లెట్ మాధురి, జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, మాజీ మండల అధ్యక్షులు కందుకూరి చలమయ్య, కొక్కొండ లక్ష్మీనారాయణ, శత్రు నాయక్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు ,ఆకుల రమేష్, డొంకన రాజు గౌడ్, ధ్యాన బోయిన సత్యనారాయణ ,జక్కుల వెంకటేష్, ఏడుమూల ఆంజనేయులు, కనకయ్య, బొల్లు నరసింహ, రమేష్ నాయక్, నరేందర్ నాయక్, మేకల పాండు, భాస్కర్, పాముల ప్రవీణ్, కూరేళ్ల సందీప్ చారి, ఇమ్మడి సంతోష్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమిద్దాం

**-రాజీవ్ యువ వికాస్ పథకాన్ని లబ్దిదారులకు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తాం**
**-ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**
**-కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి**




వలిగొండ జూన్ 1 (నిజం చెపుతాం)యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమిద్దామని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని లబ్దిదారులకు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఆదివారం ఏఐవైఎఫ్ వలిగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ నరేంద్రమోదీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాధకరమని, దేశాన్ని 100 సంవత్సరాలు వెనక్కి తీసుకొనేలా ఆర్ఎస్ఎస్ విధానాలతో పాలించడానకి ఎన్డీఏ ప్రభుత్వం నీచ కుటిల రాజకీయాలకు తెరలేపారని, ఈ విధానాలను దేశ యువత, పౌరులు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ పౌరులకు అందించాల్సిన సంక్షేమ ఫలాలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మోడీ అంటే కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి ఊడిగం చేసే ప్రధాని అని, ప్రధాని బాధ్యతను సైతం దుర్వినియోగం చేసే చరిత్ర హీనుడని ఆయన ధ్వజమెత్తారు. దేశంలో కార్పోరేట్ సంస్థలు దేశ అభివృద్ధి కన్నా వారి స్వలాభ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారే తప్పా, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని, దేశంలోని పౌరులు అమాయక ఆధీవాసీలను హనం చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ పాలకుల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందని, రాష్ట్రంలోని 16.25 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇప్పుడు కొత్తగా సీబిల్ స్కోర్ తప్పకుండ ఉండాలనే నిబంధనతో లక్షల మంది యువతను ఈ పథకానికి దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. గతంలో ఏవైనా లోన్లు తీసుకుని కట్టనివారి అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యే అవకాశం ఉందని, దరఖాస్తుదారుల లోన్ హిస్టరీ, సిబిల్ స్కోర్ వివరాలను బ్యాంకుల నుంచి సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వాటి ఆధారంగా 40% అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యే అవకాశముందన్నారు. ఉపాధి లేకపోవడం వల్లనే యువత ప్రైవేట్ లోన్స్, బెట్టింగ్ ఇతర యాప్స్ ల రూపంలో అప్పులు తీసుకుంటున్నారనీ, ఇలాంటి వారికి సీబిల్ స్కోర్ తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఎటువంటి నిబంధనలు పెట్టకుండా అందరికి ఉపాధి కల్పనకు ఈ స్కీమ్ ద్వారా డబ్బులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే లబ్దిదారులకు ఈ పథకాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు, కార్యదర్శి మారోజు నర్సింహా చారి, సుద్దాల సాయి కుమార్, నేతలు మేడి దేవేందర్, మామిడికాయల నరేష్, పబ్బు కార్తీక్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్టూరు గ్రామంలో కామ్రేడ్ గట్టికొప్పుల లింగయ్య గారి 4వ వర్ధంతి వేడుకలు

మోటకొండూరు: జూన్ 01(నిజం చెపుతాం) మోటకొండూరు మండలలోని వర్టూరు గ్రామంలో కామ్రేడ్ గట్టికొప్పుల లింగయ్య గారి 4వ వర్ధంతి జరపడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై గట్టికొప్పుల లింగయ్య గారి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ...లింగయ్య గారు తన చిన్ననాటి నుంచి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకార్సులై యి 18 సంవత్సరాలకు అయిన క్రియాశీల సభ్యత్వం పొందాడు వట్టూరు గ్రామంలో ఆయన ప్రజా సంఘాలు కూలి సంఘం రైతు సంఘం ప్రజా సంఘాలు ఏర్పాటు చేసి కమ్యూనిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నాయకుడు లింగయ్య ఆ రోజుల్లో వట్టూరు గ్రామంలోని భూ సమస్యపై ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వర్టూరు మీ మంగల్ గడ్డ భూములను పేద ప్రజలకు ఇళ్లస్థలాలకు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయించిన నాయకుడు లింగయ్య ఆ రోజుల్లో నీటి సంఘం చైర్మన్ గా పనిచేయడం జరిగింది లింగయ్య గారు అంచలంచలుగా గ్రామ సభ్యుడు నుండి మండల కార్యవర్గ సభ్యునిగా ఎదిగి వర్టూరు గ్రామంలో ప్రజల వైపు నుండి ప్రజా సమస్యలను ముందుకు తీసుకువెళ్లిన నాయకులు లింగయ్య ఆ రోజుల్లో లింగయ్య వర్టూరు గ్రామంలోని కీలకపాత్ర పోషించి పార్టీని ముందుకు నడిపించిన లింగయ్య ఈ నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్య తో చనిపోవడం జరిగింది. లింగయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అని అన్నాడు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధ గానిమాణిక్యం మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గ్రామ శాఖ కార్యదర్శి సూదగాని వెంకన్న నల్ల రాములు పల్లె శీను,గువ్వ సిద్ధులు గట్టికొప్పుల శ్రీనివాస్ గువ్వా సిద్ధులు గట్టి




కొప్పులశ్రీకాంత్ పల్లె పవన్ బొట్ల అశోక్ కుటుంబ సభ్యులు నాగలక్ష్మి గట్టికొప్పుల లక్ష్మీనారాయణ గట్టికొప్పుల అమరేందర్ శ్రీను పాల్గొన్నారు.

# మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం





**- చిమిర్యాల గ్రామంలో నూతన మంచినీటి వాటర్ ఫిల్టర్ ప్రారంభించి కేక్ కట్ చేయించిన**
**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిమిరియాల,మాజీ సర్పంచ్ దోనూర్ జైపాల్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,జూన్1,(నిజం చెపు తాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో నూతనంగా మంచినీటి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి,కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో,గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు.అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో అత్యంత అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది అంటే అది కేవలం ప్రజల మనిషి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవేనన చెప్పుకొచ్చారు.నియోజకవర్గంలో ఎండల తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ప్రత్యేక నిధులచే గ్రామ గ్రామాలలో బోర్లు వేయించి మోటార్లు,బిగించి ప్రజల నీటి సమస్యను తీరుస్తున్నారని ఈ సందర్భంగా ఆయన సేవలను దోనూర్ జయపాల్ రెడ్డి కొనియాడారు.రాజన్న గొప్ప సేవా తత్వం,ప్రజల పట్ల అభివృద్ధి కాంక్ష,అకౌంటిత దీక్షిత,తో రాబోయే రోజుల్లో మంత్రి వర్గ విస్తరణలో స్థానం దక్కాలని ఆయన దేవుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ ప్రజలు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయం లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**- ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి**





చౌటుప్పల్,జూన్1 (నిజం చెపుతాం) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనిశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామికి మరియు శ్రీ కాశీ విశ్వేశ్వరునికి పంచామృత అభిషేకములు,అష్టోత్తర పూజా కార్యక్రమమాన్ని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి-లక్ష్మీ దంపతుల పేరున అర్చన ఆశీర్వచనం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినము పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేకపూజలు చేసి ఆ సీతారామచంద్రస్వామిని కాశీ విశ్వేశ్వరుని ఒకే ఒక కోరిక కోరుకోవడం జరిగిందని,అదే మునుగోడు ప్రాంతం అభివృద్ధి జరిగి,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలంటే త్వరలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించే విధంగా భగవత్ సంకల్పం ఉండాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు పులిహోర,స్వీట్,ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు మోగుదాల రమేష్ గౌడ్,దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, వెంకటేశం,వెన్నెల రవి గౌడ్,తూర్పాటి నరసింహ,మాజీ వైస్ ఎంపీపీలు ఉప్పు భద్రయ్య, బొంగు జంగయ్య,బాలకృష్ణ గౌడ్,ఎండి బాబా షరీఫ్,బత్తుల విప్లవ గౌడ్,దీప రాజు,బొబ్బిలి రాజేందర్,పాక చిరంజీవి,కంచర కుంట్ల రామిరెడ్డి,ఎస్.కే జానీ బాబు,బండమీద వెంకటేష్,ఊదరి నరసింహ,తూర్పునూరు శ్రీకాంత్ గౌడ్,వర్కాల రాము గౌడ్,డాకోజి అజయ్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ 18వ వార్డులో ఘనంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- చిన్నారులకు పలకలు,స్కూల్ బ్యాగులు అందజేసిన 18వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ-భాస్కర్**



చౌటుప్పల్,జూన్1 (నిజం చెపుతాం): మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ 18వ వార్డులో గల అంగన్వాడీ(2),(10)వ కేంద్రాలలోని చిన్నారులకు మరియు 18వ వార్డు హనుమాన్ నగర్ లోని విద్యార్థులకు పలకలు,బలుపాలు స్కూల్ బ్యాగులు మరియు స్వీట్ లను 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ-భాస్కర్ దంపతులు వారి చేతుల మీదుగా పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టినరోజు కేకును కటింగ్ చేసి,వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ దంపతులు మాట్లాడుతూ.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అతి త్వరలో ప్రకటించే తెలంగాణ క్యాబినెట్ లో మంత్రి వర్గంలో స్థానం దక్కాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వి.సుజాత,జ్యోతి,లింగా చారి,గోవర్ధన్ చారి,చింతల సాయిలు,ఎల్లయ్య, జగన్,పాపిరెడ్డి శంకర్,నారాయణ చారి, నరసింహ,నరసింహ చారి,బి.యాదగిరి,రాజు, మధు శివ,రాజు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంగన్వాడీ చిన్నారుల తల్లిదండ్రులు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రపంచ సైకిల్ డే సందర్భంగా సైకిల్ ర్యాలీ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 1: భూపాలపల్లి పట్టణంలో ప్రపంచ సైకిల్ డే నీ క్రీడల అధికారి ఘనంగా నిర్వహించారు. ప్రపంచ సైకిల్ డే సందర్భంగా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సి.హెచ్ రఘు ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని స్థానిక కృష్ణ కాలనీ నుండి అంబేద్కర్ బొమ్మ సెంటర్ వరకు సైకిల్ ర్యాలీని భూపాలపల్లి స్థానిక ఎస్ఐ సాంబమూర్తి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కోచ్ ఐశ్వర్య, మరియు క్రీడా కారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలి

**- పీఆర్టీయూ డిమాండ్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూన్ 01 నిజం న్యూస్ ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు కనీసం ముగ్గురు టీచర్, విద్యార్థుల సంఖ్య 30 కంటే పెరిగితే ప్రతి ప్రీ ప్రైమరీ తరగతిని పరిగణనలోకి తీసుకొని తరగతికి కనీసం ఒక ఉపాధ్యాయుడి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుత యూడైస్ సంఖ్య ఆధారంగా జూన్ 13 వ తేదీ లోపు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ప్రభుత్వం విడుదల ఉత్తర్వులు విద్యా వ్యవస్థను అయోమయానికి గురి చేస్తున్నాయని తెలిపారు. బడిబాట కార్యక్రమం పూర్తయ్యేసరికి ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. బడిబాట కార్యక్రమం పూర్తయిన తర్వాత మాత్రమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో 60 మందికి ఇద్దరే టీచర్లు 90 మందికి మందికి ముగ్గురు టీచర్లు అని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఖచ్చితంగా ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు, పూర్వ ప్రాథమిక తరగతి ఉంటే అదనంగా మరో ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవస్థను పరిశీలించకుండా పాఠశాలలు తెరిచే ముందే సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం విద్యా వ్యవస్థలో గందరగోళంలో నెట్టి వేయడమే అన్నారు. ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు గ్రామాల్లో పర్యటించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకునేందుకు తీవ్రంగా కృషి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ తో సంబంధం లేకుండా వేసవి సెలవుల్లో ప్రతి ఇల్లు తిరిగి విద్యార్థుల సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. వందల పాఠశాలల్లో వేసవి శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరికాదన్నారు. విద్యార్థులు లేనిచోట పని చేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరైనదేనని, ఈ సర్దుబాటు బడిబాట పూర్తయ్యాక విద్యార్థుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని సర్దుబాటు చేయాలని కోరారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలతో ఉన్నతంగా ఎదిగి, అన్ని సామర్థ్యాలను సాధించడానికి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని పేర్కొన్నారు. మౌలిక వసతులు బాగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో 60 మంది పిల్లలు ఉంటే కేవలం ఇద్దరు, 90 మంది వరకు ముగ్గురు టీచర్లు అని పేర్కొనడం దురదృష్టకరం అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. విద్యార్థుల సంఖ్య 30 మంది ఉంటే కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు, సంఖ్య 30 మందికి పైబడి ఉంటే తరగతికి ఒక ఉపాధ్యాయుడు కచ్చితంగా ఉండాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ఉంటే విద్యార్థులు ప్రైవేటు పాఠశాల వెళ్లకుండా ఉంటారని తెలిపారు.



ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఆదరాబాదరాగా జూన్ 13 వ తేదీ లోపు ఉపాధ్యాయ సర్దుబాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం గందరగోళానికి దారితీస్తోందని వాపోయారు. ఈ ఉత్తర్వుల వల్ల ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని చెప్పారు. ప్రభుత్వం విద్యా శాఖ అధికారులు ఆలోచించి ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతి విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోవడమే కాక, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ఉపాధ్యాయుల సర్దుబాటును బడిబాట అనంతరం చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు పెంచడానికి పీఆర్టీయూ నిరంతరం పని చేస్తుందని, హేతుబద్ధంగా ఆమోద యోగ్యంగా విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం సర్దుబాటు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు

గూడూరు ప్రతినిధి జూన్ 01 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలోని వంపుతాండ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శ్రీను కుమార్తె ప్రియ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించగా వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగట సానుభూతి తెలియజేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రతినిధి శివరాత్రి సంపత్. మండల కార్యదర్శి సూర గంగయ్య. ఓర్స్ రాజేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్. మాజీ సర్పంచ్ వసంత రవి. యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్.తదితరులు పాల్గొన్నారు...



# ఆర్థిక సహాయం అందించిన గ్రామ పంచాయితీ కార్మికులు

గూడూరు ప్రతినిధి జూన్ 01 నిజం చెబుతాం గూడూరు మండలం జగన్ నాయకులగూడెం గ్రామపంచాయతీ కారాబార్ పెనుక నాగయ్య ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమం లో జిల్లాఅధ్యక్షులు ఎండి మూహినొద్దీన్ మండల ఉపాధక్షలు బత్తుల వెంకటయ్య పూల వెంకటస్వామి రమేష్ బ్రహ్మయ్య గూడూరు మండల జీపీ కార్మికులు పాల్గొన్నారు



# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 01 (నిజం చెపుతాం)శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, జూన్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ



నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# ఏదుల మండల అధ్యక్షుని బరిలో పందెం సుఖేందర్ రెడ్డి

**- ఎమ్మెల్యే మెగా రెడ్డికి అనుచరులతో వినతి**
**- పార్టీ ఆదేశిస్తే ఇంకా ఉత్సాహంతో పని చేస్తా**
**- స్థానికంగా ప్రజలతో కలిసిపోయే వ్యక్తి పందెం సుఖేందర్ రెడ్డి**
**- పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు**

ఏదుల మండలం రిపోర్టర్ 01, జూన్ (నిజం చెపుతాం)మండలం కాంగ్రెస్ పార్టీగా అధ్యక్షునిగా అప్లికేషన్ ఎమ్మెల్యే కి పందెం సుఖేందర్ రెడ్డి ఇవ్వడం జరిగింది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం పనిచేస్తున్న నిజమైన నాయకుడు సుఖేందర్ రెడ్డి,ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా విధంగా కృషి చేస్తున్నారు.అదే పదవికి దాసరి జానకి రాముడు యాదవ్ ఎమ్మెల్యేకు అప్లికేషన్ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా



ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్ష పదవి కొరకు కాటమోని రమేష్ యాదవ్ ఎమ్మెల్యేకు అందించడం జరిగింది.ఎద్దుల జనార్దన్ రెడ్డి. డి.రామ్ రెడ్డి,మాజీ వార్డ్ నెంబర్ ఉల్పాల శేశిరెడ్డి, తిరుపతిరెడ్డి బుల్లె వెంకటయ్య, మాల బాలస్వామి, కాటమోని మునేష్ యాదవ్ మాజీ వార్డు మెంబర్,కాంగ్రెస్ ప్రజలు ఎమ్మెల్యే మెగా రెడ్డికి వినత పత్రం అందించడం జరిగింది.

# అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం ర్యాలీ

మహబూబాబాద్, జూన్.01 టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తాం న్యూస్) ఫిట్ ఇండియా లో భాగంగా జూన్ రెండు అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా సైకిల్ ర్యాలీనీ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ఎన్టీఆర్ స్టేడియంలి వరకు జరిగిన ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓ. జ్యోతి మాట్లాడుతూ సైక్లింగ్ వలన శరీరానికి అందం, ఆరోగ్య పటుత్వం లబిస్తుందని, సైకిల్ తొక్కడం వలన ట్రెస్ నుంచి విడుదల పొందుతారని, కాలుష్యరాహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బాస్కెట్బాల్ కోచ్




కుమార్ స్వామి తైక్వాండో కోచ్ రాంబాబు, క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోనిపల్లి లో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం...

వెల్దండ (నిజం చెపుతాం )జూన్1: వెల్దండ మండలం, కంటోనిపల్లి గ్రామ పంచాయతీకి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధుల నుండి 10 లక్షల సిసి రోడ్డు, 15 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కేటాయించడం జరిగింది. పనుల ప్రారంభంలో భాగంగా ఆదివారం నాడు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సురేందర్, సెక్రెటరీ పై యస్, ఏఈ సురేందర్ రెడ్డి, బాలస్వామి గౌడ్,కృష్ణయ్య గౌడ్, మహేష్ పాల్గొనడం జరిగింది.



# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు

ఏటూరు నాగారం జూన్ 1 (నిజం చెపుతాం)మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారి సూచనలా మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు...జాడి బాణక్క 28500/రూ , జనగాం మల్లయ్య 15000/రూ ,గాయం మహేందర్ 152000/రూ,కావిరి లక్ష్మి 20000/రూ ,బొగ్గం శ్రీవాణి37500/రూ :కోరం సుమలత 38000/రూ :కుమ్మరి నర్సింహా 35000/రూ :గల లబ్ధిదారులకు చెక్కులను అందజేసినా మండల కాంగ్రెస్ నాయకులు...ఈ కార్యక్రమం లో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, %ఎ% సెల్ మండల అధ్యక్షులు సునార్కని రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మాదాసు రాజేందర్,మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు చేర్ప



పగిడయ్య ,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సునార్కని సాంభశివ, యూత్ కాంగ్రెస్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్, యూత్ నాయకులు కుమార్, నరేష్, దుర్గారావు, పవన్,దుర్గారావు, సీనియర్ నాయకులు గోస్కుల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

# గోవిందాపురం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఉమ్మినేని బాబు ఎన్నిక

బోనకల్,జూన్1(నిజం చెపుతా%శీ%)బోనకల్ మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా ఉమ్మినేని బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉప కార్యదర్శిగా ధరంపురి పుల్లయ్య, జనరల్ సెక్రెటరీగా ఏసు పోగు బాలకృష్ణ, కోశాధికారి కాకనబోయిన



సుబ్బారావు, ఎస్.కె నాగుల్ మీరా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామకోటేశ్వర , మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, ఎస్ఎస్సిఎల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్,కళ్యాణపు నాగేశ్వరరావు. బ్రహ్మం. లక్ష్మీనారాయణ. స్వామి దాసు. నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.

# భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులు



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 01(నిజం చెపుతాంనారాయణఖేడ్ మండల పరిధిలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు ఈ నెల 03-06-2025 నుండి 17-06-2025 వరకు నిర్వహించడం జరుగుతుంది అని నారాయణఖేడ్ తహశీల్దార్ హాసినబేగం ఆదివారం ప్రకటనలో తెలిపారు (గ్రూప్ ఎ ).హసీనాబేగం తహశీల్దార్, జి.జైపాల్ జూనియర్ అసిస్టెంట్,మల్లేష్ కుమార్ సర్వేయర్,దినకర్ జూనియర్ అసిస్టెంట్,అపర్ణ రెడ్డి జూనియర్ అసిస్టెంట్,విఆర్ఎ లు పండరి,శంకర్ (గ్రూప్ - బి) జె.రాజు పాటిల్ నాయబ్ తహశీల్దార్, ఎస్. మాధవరెడ్డి గిర్దవర్,సుధాకర్ జూనియర్ అసిస్టెంట్, ఆర్.మాణిక జూనియర్ అసిస్టెంట్,నర్సింలు విఆర్ఎ(గ్రూప్ - సి)ఎస్.రాజు నయాబ్ తహశీల్దార్, కె.అనిల్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్, శ్రీకాంత్ జూనియర్ అసిస్టెంట్, సంగమేశ్వర్ విఆర్ఎ లు మూడు గ్రూపులు గా క్రింద తెలియపరిచిన తేదీల ప్రకారం భూ భారతి రెవెన్యూ సదస్సులు వుంటాయితేదీ 03-06-2025 అబ్బేంద,ఖానావూర్,అల్లావూర్,04-06-2025 అనంతసాగార్,అంత్వర్, జి.హుక్రణ, 05-06-2025 చప్ట కె,చందాపూర్,హంగిర్గ బి,06-06-2025 గంగపూర్,పంచగమ, హంగిర్గ కె,09-06-2025 మద్వర్,మన్సూర్ పూర్,జూకల్,10-06-2025 హన్మంతరావు పేట, పిప్రీ, కంజీపూర్,11-06-2025 లింగావూర్,నత్యాగవు,కొండావూర్,12-06-2025 నవిలివేంట్,జుజాల్పూర్,నాగవూర్,13-06-2025 సంజీరావుపేట్,జగన్నాధ్ పూర్,నర్సాపూర్,16-06-2025 ర్యకల్, చంద్ ఖన్ పల్లి,నారాయణఖేడ్,17-06-2025 వెంటాపూర్,పైడిపల్లి,రుద్రారం ఈ తేదీల వారిగా గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడును అని ఒక ప్రకటనలో నారాయణఖేడ్ తహశీల్దార్ హసినబేగం తెలిపారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన మాజీ ఎంపీపీ



మాడ్గుల జూన్ 01 (నిజం చెపు తాం):మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కొరకు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య ఆన్లైన్ లో నమోదు చేసుకున్న జిరాక్స్ కాపీలను మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం హైదరాబాదులో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో ఆయనకు అందజేసినట్టు వారు చెప్పారు.మండల పరిషత్ లు ఏర్పడి దాదాపు 30 సంవత్సరాలు గడిచిన ఎస్సీ సామాజిక వర్గానికి అధ్యక్ష పదవిని ఇచ్చిన దాఖలాలు లేవని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి హయాంలోనైనా మండల అధ్యక్ష పదవి ఎస్సీలకు కేటాయించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరినట్టు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్,గిరి కొత్తపల్లి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,అన్నేబోయనపల్లి మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు,సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,గౌని నారాయణ గౌడ్, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

# ఎస్సీ లైనందులకే ఎవ్వరి టాయిలెట్లు వారే కడుకోవాల

**- మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య.**



జడ్చర్ల జూన్ 1 (నిజం చెపుతాం)రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలలు లేకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నాది. రాష్ట్ర ఎస్సీ గురుకుల కార్యదర్శి అలుగు వర్శిని గురుకులంలో చదువుతున్న విద్యార్థులు పారిశుధ్యం టాయిలెట్స్ ఎవ్వరవి వారే కడుకోవాలి అనడం ఎంతవరకు సమంజసం.రాష్ట్ర మంత్రుల పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో వారి పిల్లలు వారే టాయిలెట్లు కడుగుతున్నరా .విద్యార్థి దశలో పిల్లలపై వివక్ష చూపడం తగదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .రాష్ట్రంలో పాఠశాలలలో చదువుతున్న విద్యార్తులు ఎవ్వరి టాయిలెట్స్ వారే కడుకోవాలని సర్కులర్ తీయలన్నారుగురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి టాయిలెట్స్ వారే కడుకోవాలి అని ఆదేశాలు జారీచేసిన వర్శినిపై చర్యతిసుకోవలన్నారు.ఆ పోస్ట్ నుండి ఆమెను తొలగించాలన్నారు.

# ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 01(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం ఆప్తులు పీఆర్టియు సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పోతాన్ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద-నెహ్రూ నాయక్ చౌహాన్ గారి ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా వారికి గజమాలతో సన్మానించి వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వృత్తిల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో మంచిదని ఉపాధ్యాయ వృత్తి అనేది పవిత్రమైనదని ఉపాధ్యాయ వృత్తితో ఎంతోమంది జీవితాలలో వెలుగును నింపి వారి జీవితాలను మంచి మార్గంలో తీసుకుపోవడానికి ఉపాధ్యాయ వృత్తి ఎంతగానో తోడ్పడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు . ఈ కార్యక్రమంలో వారితో పాటు రాములు నాయక్ మాజ ఎమ్మెల్సీ,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పీఆర్టియూ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్,దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, మజీద్ మాజీ కౌన్సిలర్,జైపాల్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్,సంగా రెడ్డి, పాండురంగారెడ్డి, తదితర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లో మద్యం సీసాలతో రైతన్నల తిప్పలు




జూన్ 1 (నిజం చెపుతాం )ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వారం రోజుల నుంచి వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో రైతులు దుక్కులు దున్నుతున్నారు కొందరు పోకిరీలు రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లో మద్యం తాగి సీసాలు పలగొట్టడం అన్నదాతలకు ఇబ్బందిగా మారింది భూమి దున్నుతున్న సమయంలో రైతులు మూగ జీవాల కాళ్లకు మద్యం సీసాలు గుచ్చుకొని తీవ్ర రక్తస్రావం అవుతుంది ఇప్పటికైనా మద్యం బాబులు పొలాల్లో మద్యం సీసాలను పగల గొట్టొద్దని రైతులు కోరుతున్నారు

# ఘనంగా పిసిసి కార్యదర్శి రామిరెడ్డి జన్మదిన వేడుకలు



మాడ్గుల జూన్ 01 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ కార్యదర్శి సూదిని రామిరెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో ఆయన నివాసంలో నిర్వహించగా మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని శాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్టు రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు.జన్మదిన వేడుకలలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ,మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,మాజీ మండల అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కట్ల యాదయ్య గౌడ్, అన్నేబోయనపల్లి మాజీ సర్పంచ్ రామిరెడ్డి,డీఎస్ఓ ధార రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శరత్ రెడ్డి,టీచర్ పులి కంటి లక్ష్మయ్య,మొగిల్ల చిన్ని కృష్ణ, తదితర కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 01 (నిజం చెపుతాం):-జాతీయ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, నిజామాబాద్ జిల్లా కబడ్డీ సంఘ ఉపాధ్యక్షులు, జిల్లా జిమ్నాస్టిక్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులుగా వివిధ సంఘాలకు ఎనలేని సేవలు అందించిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ కు చెందిన ఎం. వి. సుబ్బారావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మృతికి క్రీడా సంఘాల నాయకులు నివాళ్లు అర్పించారు.

# తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 01 (నిజం చెపుతాం):-తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యునైటెడ్ ఫూలే ఫ్రంట్ పని చేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో యూపీఎఫ్ నాయకులతో సమావేశమయ్యారు. యూపీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కన్వీనర్గా బొల్లా శివశంకర్, కో-ఆర్డినేటర్గా ఆలకుంట హరి, అడ్వైజర్గా గట్టు రామచందర్ రావు, మరో 50 మందిని కో కన్వీనర్లుగా నియమించారు.

# యాదాద్రి నుండి గన్ పార్క్ వరకు “పాదయాత్ర”





**- ముదిరాజ్ లను “%దీజ=ూ%” లో చేర్చాలి**
**- కోట్ల పుష్పలత ముదిరాజ్**

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ జూన్ 1 (నిజం చెప్తాం)ఆదివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో మే 25 న మొదలైన పాదయాత్ర యాదాద్రి,భువనగిరి,బీబీనగర్, ఘటకేసర్ మీదుగా సాగి హైదరాబాద్ గన్ పార్క్ వద్ద ముగిసింది పాదయాత్ర చేసి ప్రభుత్వం వారు ముదిరాజ్ లను %దీజ-ఔ% నుంచి %దీజ-ూ% లో చేరుస్తాను అని వారికి మంత్రి మండలి లో చోటు కల్పిస్తాను అని నామినేటెడ్ పోస్టులు, చైర్మన్ పోస్టులు మాకు చెందాల్సినవి చెందట్లేదు అన్ని రెడ్డిలకు మాత్రమే చెందుతున్నాయి ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని గవర్నమెంట్ ఏర్పాటు అయి 15 నెలలు అయిన రేవంత్ రెడ్డి చేసింది ఏమి లేదని కనిపించే కంచెలు తీసేసిన రేవంతన్న కనపడని కంచెలు వేసుకొని కూర్చున్నాడు, మేము కలుస్తాము అంటే సమయం ఇవ్వట్లేదు, నీలం మధు ముదిరాజ్ ను ఎంఎల్ సి చెయ్యాలి, సంజీవ్ ముదిరాజ్ కు నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము,పెద్దపెద్ద కులాలతో (%దీజ-ఔ%) మమ్మల్ని ఉంచితే మాకు చెందవలసిన రిజర్వేషన్లు, పోస్టులు మాకు చెందట్లేదు,చిన్న చిన్న కులాలు ఉన్న (%దీజ=ూ%)లో కలిపితే మాకు కచ్చితమైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కోట్ల పుష్పలత ముదిరాజ్, సంజీవ్ ముదిరాజ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు శివ, సాయన్న,కృష్ణయ్య విజయ్ కుమార్,ఓదెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ రాష్ట్ర స్థాయి సమావేశంలో జిల్లా నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 01 (నిజం చెపుతాం):-బీసీలకు అనుకూలించే అంశాలు, తక్షణ కర్తవ్యంపై హైదరాబాద్లోని కలింగ భవన్లో విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం అభినందనీయమన్నారు. కేంద్రం బీసీ కులగణనకు సుముఖత వ్యక్తం చేయ్యడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 42% రిజర్వేషన్లు కల్పించాలన్నారు.

# ఉత్సవ కమిటీ కార్యాలయం ప్రారంభం...

గండిపేట్, జూన్ 1 (నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కమిటీ చైర్మన్ కె. చంటిబాబు, కార్వాన్ కాంగ్రెస్ ఇన్చార్జి ఉస్మాన్ లు అన్నారు. ఆదివారం మధ్యాహ్నం లంగర్ హౌస్ లోని గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బోనాల ఉత్సవాలను మొదటగా ఇక్కడనే ప్రారంభమవుతాయని ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పసుపు నూరి శ్రీనివాస్, సంతోష్ గౌడ్, దుర్గాప్రసాద్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం



బాల నగర్ జూన్ 1 (నిజం చెపుతాం)సింగమ్మగూడ గ్రామపంచాయతీ అంజమ్మ తండాలో నేడు మాజీ జెడ్పీటీసీ సభ్యులు మోహన్ నాయక్ తనయుడు గోవర్ధన్ నాయక్ వివాహ విందు కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రులు హరీష్ రావు, లక్ష్మారెడ్డిలకు రంగారెడ్డిగూడ వద్ద స్వాగతం పలికిన పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్..**

మాడ్గుల జూన్ 01 (నిజం చెపుతాం): గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో,ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తో పాటు గ్రామస్తులైన పందుల మహేష్ గౌడ్,పందుల సురేష్ గౌడ్, కొప్పుల శ్రీరాములు గౌడ్, కొప్పుల శివకుమార్ గౌడ్, కొప్పుల మహేష్ గౌడ్, తెరటి పల్లి గురునాథం క్రీడాకారులకు సహకారం అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీటీసీ గ్యార వెంకటయ్య (చంటిబాబు),బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పందుల శ్రీకాంత్,నాయకులు కొప్పుల సైదులు,క్రికెట్ క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 1500 రోజులకు చేరుకున్న అన్నదాన సేవా కార్యక్రమాలు

**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

వేములవాడ జూన్ 1 (నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1500 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఆదివారం రోజున రాజన్న ఆలయం వద్ద 200మంది పేదలకు, అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదాన మరియు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు




మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, పాత సంతోష్, నక్క వేణు, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, మధు రఘునందన్ వాణి దంపతులు, మిల్కూరి సంతోష్ కుమార్ మనవడు మనవరాలు మిల్కూరి కృషి పటేల్ కృతిక పటేల్ మనోజ్ రమేష్ వంశీ వేణు శ్రీధర్పాల్గొన్నారు.

# ప్రతీ బంజారా పౌరుడు సేవాలాల్ సైనికులు గా పని చేయాలి

**- రవీందర్ నాయక్**

శేరిలింగంపల్లి, జూన్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భోగ్ బండారో కార్యక్రమం మరియు బంజారా వేద పాఠశాల ను బంజారా నాయకులు మాజీ మంత్రివర్యులు బంజారా గాంధీ అయినా రవీందర్ నాయక్ చేతుల మీదుగా బంజారా వేద పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఈ తరం బంజారా పిల్లలు మరియు యువకులు బంజారాల యొక్క సంస్కృతి సాంప్రదాయం మరియు సేవాలాల్ మహారాజ్ బంజారాల జాగృతి కోసం చేసిన పోరాట ప్రతిమలను తెలియజెప్పాల్సిన అవసరం ఉ ఒదన్నారు. ప్రతి బంజారా పౌరుడు సేవాలాల్ మహారాజ్ సైనికులుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బంజారా గాయకులు బంజారా ప్రవచనకర్త ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న



డాక్టర్ ఎస్ పి. నాయక్, ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, రెడ్యానాయక్, శంకర్ నాయక్,హనుమంతు నాయక్, లక్ష్మణ్ నాయక్, మహేష్ యాదవ్,లకపతి నాయక్,గోపి నాయక్, జితేందర్ నాయక్,రాఘవేంద్ర, రవి, శంకర్, మురళి నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలి బిడ్డ మొలుగురి నాగరాజు కు డాక్టరేట్ అవార్డు

చిలుకూరు జూన్ 01:( నిజం చెపుతాం న్యూస్)మండలం లోని ఆచర్లగూడెం గ్రామానికి చెందిన మొలుగురి నాగరాజు కి డాక్టరేట్ అవార్డు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు సోషల్ సర్వీస్ సామాజిక సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. మొలుగూరి నాగరాజు అతి సామాన్య కూలి చేసుకొనే కుటుంబంలో పుట్టినప్పటికీ విద్యార్థి దశనుండే వామపక్ష భావజాలంతో ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘంలో విద్యార్థి నాయకుడిగా విద్యా రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నారు అప్పటినుండే ప్రక్కవారికి ఎంతో కొంత తన వంతు సహాయం చేయాలని ఉద్దేశంతో ముందుకు సాగే వారు అందులో భాగంగానే 13 సంవత్సరాల క్రితం ఆలోచన ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి మొదటిగా ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను చదవనిద్దాం ఆడపిల్లను ఎరగనిద్దాం అనే నినాదంతో భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా పోస్టర్లు ముద్రించి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళ మంత్రులైన డీకే అరుణ, సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మరియు ఉత్తంకుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క గార్ల చేతుల మీదుగా రాష్ట్ర రాజధాని హైదరాబాదు లో పోస్టర్ ఆవిష్కరణ చేసి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆనాటి ఉన్నత అధికారులతో ప్రశంసలు పొందడం జరిగింది. విద్య ఒక్కటే సమాజంలో మనిషికి మహోన్నత గౌరవాన్నిస్తుందనే ఉద్దేశంతో పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చదువులో ముందున్న పేద విద్యార్థిని విద్యార్థులకు ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందించడం జరిగింది. అంతేకాకుండా పేద విద్యార్థిని



విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత బ్యాంకు ఉద్యోగాలకు కోచింగ్ ,(ముత్తూట్ బ్యాంక్)ఆధ్యాత్మికం,వైద్యం, ఉచిత కంటి వైద్య శిబిరం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది , ఆలోచన ఫౌండేషన్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ ను పరిశీలించిన డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ రంగాలలో ప్రావీణ్యత సాధించిన ముగ్గురిలో ఒకరిగా మొలుగూరి నాగరాజు కి ఆ గౌరవం దక్కింది ఆచార్యుల గూడెం గ్రామం నుండి మొదటి డాక్టరెట్ పొందిన వ్యక్తిగా నాగరాజు కి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మునుముందు ఇంకెన్నో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించి. వారి కుటుంబ సభ్యులకు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు అభినందించారు.

# ఉత్సవ కమిటీ కార్యాలయం ప్రారంభం...

గండిపేట్, జూన్ 1 (నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కమిటీ చైర్మన్ కె. చంటిబాబు, కార్వాన్ కాంగ్రెస్ ఇన్చార్జి ఉస్మాన్ లు అన్నారు. ఆదివారం మధ్యాహ్నం లంగర్ హౌస్ లోని గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బోనాల ఉత్సవాలను మొదటగా ఇక్కడనే ప్రారంభమవుతాయని ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పసుపు నూరి శ్రీనివాస్, సంతోష్ గౌడ్, దుర్గాప్రసాద్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# “మాకు న్యాయం జరిగేలా చెయ్యండి

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ జూన్ 1 (నిజం చెప్తాం) జయ గ్రూప్ కాకర్ల.శ్రీనివాస్ ను శిక్షించి మా డబ్బులు మాకు ఇప్పించి మాకు న్యాయం జరిగేలా చెయ్యండి, జయ గ్రూప్ కాకర్ల శ్రీనివాస్ జనప్రియ తో %ఎశీబ% ఉంది అని చెప్పడం తో కొనుకుందాం అని అడ్వాన్సులు దాదాపు 250 కంటే ఎక్కువ మంది జనప్రియ ను నమ్మి చేస్తే వాళ్ళు కూడా ఇలా మోసం చేస్తారు అని మేము అనుకోలేదు జనప్రియ లేఔట్ లో చూపించారు %ఎజూష్ట్రఎ% పోలీస్ లు 25 జనవరి 2023 లో అరెస్టు చేశారు,12 ఏప్రిల్ 2023 లో బెయిల్ పైన బయటకు వచ్చాడు ఒక్కొకరు 25 లక్షల కంటే ఎక్కువ కొందరు అయితే 1 కోటి 50 లక్షలు ఇచ్చారు 300 కోట్ల కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేసి పట్టుకెళ్లాడు గంగారం దగ్గర లో జనప్రియ లేఔట్ నందు చేసిన మోసం ఇది ఇదే కాకుండా 2020 లో మియాపూర్ లో ఇలాగే చేశాడు అని తెలిసింది 2011 నుండి ఇదే పనిలో ఉన్నాడు 700 కోట్లు కంటే ఎక్కువ దోచుకున్నాడు, కాబట్టి కాకర్ల.శ్రీనివాస్ ఆస్తులు, అతని బినామీ




ఆస్తులు జప్తు చేసి ప్రభుత్వం మోసపోయిన వారికి ఇవ్వవలసిందిగా న్యాయం చేయాలని కోరుకుంటున్నాము ఈ సమావేశం లో శ్రీనివాస మూర్తి, ప్రసాద్ వర్మ,అశోక్ కుమార్, రాధాకృష్ణ, బీరయ్య పాల్గొన్నారు

# రణరంగంలా మారిన పారిస్ వీధులు...

ఫ్రాన్స్‌లో ఛాంపియన్స్ లీగ్ ఫుట్‌బాల్ మ్యాచ్ విజయోత్సవాలు రక్తసిక్తమయ్యాయి. పారిస్ సెయింట్-జర్మైన్ (పీఎస్‌జీ) జట్టు గెలుపు తర్వాత అభిమానులు జరుపుకున్న సంబరాలు హింసాత్మకంగా మారి ఇద్దరి ప్రాణాలు తీయగా, వందలాది మంది గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే, ఛాంపియన్స్ లీగ్ పోటీల్లో భాగంగా పీఎస్‌జీ ఫుట్‌బాల్ క్లబ్ జట్టు, ఇంటర్ మిలన్ జట్టుపై విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆనందంలో మునిగిపోయిన వేలాది మంది పీఎస్‌జీ అభిమానులు పారిస్ వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున సంబరాలు ప్రారంభించారు. అయితే, కొద్దిసేపటికే ప్రత్యర్థి జట్ల అభిమానులకు, పీఎస్‌జీ అభిమానులకు మధ్య మొదలైన వాగ్వాదాలు తీవ్ర ఘర్షణలకు దారితీశాయి. ఈ హింసాత్మక ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు మరణించగా, మరో 192 మంది గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పారిస్ వీధుల్లో పరిస్థితి అదుపుతప్పడంతో భద్రతా దళాలు తక్షణమే రంగంలోకి దిగాయి. హింసకు పాల్పడుతున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు బాష్పవాయువును ప్రయోగించాల్సి వచ్చింది. నిరసనకారులు పలు వాహనాలకు నిప్పుపెట్టారని, బస్ షెల్టర్లను ధ్వంసం చేశారని అక్కడి వర్గాలు తెలిపాయి. వేలాదిమంది ఆందోళనకారులు స్టోర్లు, దుకాణాల్లోకి బలవంతంగా చొరబడి వస్తువులను దోచుకెళ్లారని, వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై కూడా దాడులకు పాల్పడ్డారని అధికారులు పేర్కొన్నారు.

# రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం



వేములవాడ జూన్ 01 (నిజం చెపుతాం)వేములవాడ రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన సాసాల సాగర్ జన్మదిన సందర్భంగా పేదలకు అన్నార్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మీ పుట్టినరోజు వేడుకలను రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించడం ద్వారా పేదలకు అన్నార్తులకు ఆకలి తీర్చిన వారు అవుతారని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.

# రాజన్న కోడెల మృతికి కారణమైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**- కోడెల మృత్యువాతపై స్పందించని ఎమ్మెల్యే...?**
**- ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భక్తుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం**
**- వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

వేములవాడ జూన్ 1 (నిజం చెపుతాం)వేములవాడ రాజన్న ఆలయ గోశాల నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడం ద్వారా కోడెలు పిట్టల రాలిపోయాయని ఇందుకు కారణమైన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా చీమ చిటిక్కుమన్న మాట్లాడే స్థానిక శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ కోడెల మృత్యువాత పడుతున్న ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ఆరు మాసాల క్రితం మంత్రి కొండా సురేఖ ఇచ్చిన సిఫారసు లేఖతో ఒకరికి 60 కోడేలు కేటాయించడం ద్వారా ఈ పంపిణీ ఆగిపోయిన విషయం తెలిసిందే అని చెప్పారు. తెలంగాణలోనే ఇంట్లో శుభకార్యం జరిగిన ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీలో భాగంగా ప్రతినిత్యం స్వామివారికి కోడెలు సమర్పిస్తున్నారని తెలిపారు. మరో వైపు గుడి బంద్ చేస్తారన్న ప్రచారంలో భాగంగా భక్తులు ప్రతినిత్యం వేలాదిగా తరలివస్తూ అత్యంత ప్రీతిపాత్రమైన స్వామివారికి నిజకోడెను కూడా భక్తులు సమర్పించుకుంటున్నారని తెలిపారు. ఆరు మాసాలుగా కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా, దీంతో తిప్పాపూర్ గోశాలలో కేవలం 500 కోడెలు మాత్రమే ఉంచే స్థలంలో 1200 కు పైగా కోడెలను ఉంచడం ద్వారా అనారోగ్యం బారిన పడి సరియైన ఆహారం అందక మృత్యువాత పడుతున్నాయన్నారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే నిర్ధారించడం దురదృష్టకరమన్నారు. స్వామివారికి అత్యంత ప్రతిపాత్రమైన కోడె ముక్కు ద్వారా సాలిన 22 కోట్ల ఆదాయం వస్తుండగా కనీసం వాటికి ఆహారం పెట్టలేని దుస్థితిలో రాజన్న ఆలయ అధికారులు ఈ ప్రభుత్వం ఉండడం దురదృష్టకరం అన్నారు. 500 చోట 1200 కు పైగా కోడేలు ఉండడం కనీస ఆహారం లేక మృతి చెందడం లో అధికారులకు నాయకులకు కనీస మానవత్వం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు



రాజన్న కోడెలకు ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు, ఏమైనా వైద్య సదుపాయాలు కల్పించి మందులు కొనుగోలు చేశారా మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కోడెలు చనిపోయిన తర్వాత మాత్రమే అధికారులు హడావిడి చేస్తూ పంపిణికి సిద్ధమవుతున్నట్లు కలెక్టర్ ప్రకటన చేస్తున్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, క్రాంతి కుమార్, రామతీర్థపు రాజు, నరాల శేఖర్, సిరిగి రామచందర్, నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, ముద్ర కోల వెంకటేశం, నరాల దేవేందర్, నీలం శేఖర్, మల్లేశం, రాజు, పోతు అనిల్, సందీప్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న 47వార్డ్ సచివాలయ సెక్రెటరీలు

కాకినాడ, జూన్ 01 (నిజం ప్రతినిధి): ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ సెక్రటరీల పనితీరుపై పత్రిక ప్రకటన విడుదల చేసిన సిపిఐ జిల్లా సహాయ తోకల ప్రసాద్. కాకినాడ ఎస్. అచ్చుతాపురం 47 వార్డు సచివాలయ సెక్రెటరీ పనితీరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇళ్ల స్థలాల మంజూరులో సచివాలయ సెక్రెటరీ నిర్లక్ష్యంగా వ్యవహరించారని,47 వార్డులో సచివాలయ సెక్రటరీలుగా పని చేస్తు ప్రజలను చులకన భావంతో వ్యవహరిస్తున్నసెక్రెటరీ పనితీరు కనబడుతుందని, సెక్రటరీల నిర్లక్ష్యం వల్లే వార్డ్ ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు కావడం లేదని, వారం రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదని, కరెంటు స్తంభాలపై చెట్లు కొమ్ములు నరికించాలని, రాత్రి సమయంలో వీధిలైట్లు వెలగలేకపోవడం వల్ల చీకటి లో ప్రమాదాలు జరుగుతున్నాయ ని సచివాలయాలకు సెక్రటరీ తెలియజేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇంటి పన్నులు లపై అధిక భారాలు విధిస్తు ముక్కు పిండి వసూలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టవా, సచివాలయ సెక్రెటరీ పట్టించుకోరా అని ఆయన అన్నారు.ప్రజలు చెప్పిన సమస్యలు పట్టించుకోకుండా అలసత్వం



వహిస్తున్న సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కనీసం సమాచారం తెలియజేయడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకి తెలిసేటట్లు అవగాహన కల్పించడంలో వీరు పూర్తిగా విఫలం అయ్యారని ఆయన అన్నారు.

# ఘనంగా ప్రారంభ మైన వేదాంత పండిత సభలు

మచిలీపట్నం,జూన్1,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నంలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఉభయ వేదాంత పండిత సభలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా శ్రీ రామానుజ జీయర్ స్వామీజీ భాగవతం విశిష్ట వైభవం పై అనుగ్రహ భాషణం చేశారు.భగవంతుడు ఎప్పుడూ భక్తుడిని పరీక్షిస్తాడని అన్నారు.అలాగే తనను నమ్ముకున్న వారికోసం కష్టకాలంలో ఆదుకోవటానికి ఎప్పుడూ ముందు వుంటాడని చెప్పారు.అందుకు ఉదాహరణగా శ్రీ కృష్ణ పరమాత్మను చూపించారు.భాగవతం లో సృష్టి రహస్యం దాగివుందని అన్నారు.శ్రీ కృష్ణ జన్మ రహస్యం దగ్గరనుండి కూడా మనకు భగవంతుని అనుగ్రహం ఏవిధంగా ఉంటుందో తెలియ జేస్తుందని చెప్పారు.భాగవతంలో ఒక్కొక్క అధ్యాయం ఒక్కొక్క విధానాన్ని తెలియజేస్తుందని వివరించారు.కష్టకాలంలో భగవంతుడిని ప్రార్థించడం కాదనీ,నిరంతరం భగవంతుడిని స్మరిస్తూ ఉంటే మానవ జీవితానికి అర్థం,పరమార్థం ఏర్పడుతుందని అన్నారు.అలాగే పూర్వ జన్మల ఖర్మ ఫలితాలను



బట్టి కూడా ఏ జన్మలో సుఖ దుఃఖాలు వుంటాయని,కనుక మానవుడు ఏ పని చేస్తున్నా దీనిని గుర్తుంచు కోవాలి స్పష్టం చేశారు.తొలుత స్వామీజీకి యతిరాజ భవనం కార్యదర్శి దొరడ్ల హేమప్రకాష్ సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు.అనంతరం స్వామీజీని ఘనంగా సత్కరించారు.ఈ ఉభయ వేదాంత పండిత సభకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# పేద ప్రజలకు ఇకనుంచి ఇబ్బందులు ఉండవు





## - ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, జూన్ 1,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.రాష్ట్రంలోని పేద ప్రజలకు ఇకనుంచి ఎటు వంటి ఇబ్బందులు వుండవని,రోడ్లపై నుంచొని సరుకులు తీసుకొనే అవసరం వుండదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నంలో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ చౌకధరల దుకాణాలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రేషన్ సరుకులు ఇంటింటికీ తీసుకువచ్చి ఇస్తున్నామని ప్రజలను రోడ్లపైకి నుంచో పెట్టిందని ఆరోపించారు.అంతేకాకుండా వందల కోట్లు ఖర్చు పెట్టి వాహనాలను కొనుగోలు చేసిందని విమర్శించారు.దీనిలో సైతం అవినీతి జరిగిందని అన్నారు.చౌకధరల దుకాణాలను అన్యాయంగా మూయించేసారని విమర్శించారు.దీని కారణంగా ఎంతోమంది ఉపాధిని కోల్పోయారని గుర్తు చేశారు.రేషన్ సరుకులు కూడా పూర్తి స్థాయిలో ఇవ్వకుండా నామమాత్రంగా ఇచ్చేవారని అన్నారు.మిగిలిన బియ్యాన్ని అక్రమ మార్గంలో అమ్ముకునే వారని తెలిపారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ చౌక ధరల దుకాణాలను ఏర్పాటు చేశామని చెప్పారు.గతంలో లాగ ప్రజలు రొడ్డుపైకి నుంచునే దుస్థితి వుండదని అన్నారు.ప్రజలు తమకు వీలును బట్టి షా పులకు వెళ్లి తమ సరుకులు తెచ్చుకోవచ్చునని అన్నారు.అలాగే ప్రజల సౌకర్యార్థం రెండుపూటలా చౌక ధరల దుకాణాలను తెరిచే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.రాబోయే కాలంలో మరిన్ని సరుకులు ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డి. కె.బాలాజీ,రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ,జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ,జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, టిడిపి నాయకులు,జానసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పి చిరంజీవిని కుమారి గారి మృతి , విద్యా సాహిత్య లోకానికి తీరని లోటు...

## - సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 1: - విద్యా సాహిత్య రంగాల్లో విశిష్ట కృషి చేసిన ఐడిఎల్ కళాశాలల అధినేత డాక్టర్ పి చిరంజీవిని కుమారి మృతి సాహిత్య లోకానికి కాకినాడ పట్టణానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారుఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలి విద్య సాహిత్య రాజకీయ రంగాలలో సుదీర్ఘకాలం అలుపెరగని యోధురాలు డాక్టర్ పి చిరంజీవిని కుమారి అని ఆయన అన్నారు రాజమండ్రి నగర అభివృద్ధిలో ఆమె సలహాలు కీలకపాత్ర పోషించిందని ఆయన తెలిపారు కాకినాడలో ఆమె కళాశాల ద్వారా చాలామంది ఉన్నత స్థానానికి వెళ్లారని ఆయన అన్నారు ఆమె జీవితాంతం వరకు ఆదర్శంగా నిలిచారని సమాజ సేవకు అంకితమయ్యారని వామపక్ష భావజాలంతో మెలిగారని ఆయన అన్నారు మధు ఆమె మృతికి సీపీఐ ప్రగాఢ సానుభూతి



వ్యక్తం చేస్తుందని ఆమె కు ఈ సందర్భంగా నివాళులర్పించారు

# రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు జాన్

పిఠాపురం కాంసెన్సీ యు .కొత్తపల్లి మండలం ( నిజం రిపోర్టర్ )జూన్ 1రాష్ట్రవ్యాప్తంగా మరల నూతనంగా రేషన్ షాపులు తెరవబడ్డాయి ఈ కార్యక్రమాన్ని ఉప్పాడ లో మత్స్యకార నాయకులు జాన్ చేతుల మీదుగా ప్రారంభించారు ప్రతిరోజు ఉదయము సాయంకాలం రెండుపూట్ల షాపులు తెరిచి ఉంటాయని 1 తారీకు నుంచి 15వ తారీకు వరకుసప్లై చేస్తారని 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులు సప్లై చేయబడతాయని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సరుకులు ఇవ్వబడును ఈ కార్యక్రమంలో



పలువురు గ్రామ పెద్దలు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు

# అఖండ ఫౌండేషన్ సారధ్యంలో అడిషనల్ ఎస్పీ టిడిపి విఠలేశ్వర్ పదవీ విరమణ మహోత్సవం..

బాపట్ల( నిజం చెపుతాం )40 సంవత్సరాల పోలీస్ సేవకు అంకితమై ఎన్నో అవార్డులు రివార్డులు అందుకొని శాంతి భద్రత పరిరక్షణకు నిరంతరం రక్షకుడుక పనిచేసి శభాష్ అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ అనే విధంగా తన సేవలను పోలీస్ శాఖకు సేవలందించిన అడిషనల్ ఎస్పీ కి వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, నిబద్ధతకు నిలువెత్తు సత్కారం లభించింది. చిత్తశుద్ధి, విలువలతో సాగిన ఉద్యోగ జీవితానికి సార్థకత వచ్చింది. ప్రతి నిమిషం ప్రజా సేవ కోసం తపించిన మంచి మనిషికి.. ఆ ప్రజల గుండెల్లోనే స్థానం దక్కింది. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, విన్నకోట సురేష్ఆధ్వర్యంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు వీడ్కోలు సభ బాపట్ల సాయి గ్రాండ్ కన్వెన్షన్ హాల్ వద్ద ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. విన్నకోట సురేష్ అన్నీ తానై నడిపించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూబీ విధి నిర్వహణలో నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు రూపం రిటైర్డ్ అడిషనల్ ఎస్పి టి.పి విఠలేశ్వర్, డిపార్ట్మెంట్ లో ఎవరిని అడిగినా చెప్పే అటువంటి పేరే విఠలేశ్వర్ అని ఎమ్మెల్యే అన్నారు.. ఆయన రిటైర్మెంట్ జీవితం ఆనందంగా ఆధ్యాత్మికంగా గడపాలని ఆయన అన్నారు..అనంతరం విన్నకోట సురేష్ మాట్లాడుతూ విధి నిర్వహణే దైవ స్వరూపంగా మలుచుకుని, తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఎంత కాలం పని చేశామన్నది కాదని, ఎలా పని చేశామనేదే ప్రధానమని చెప్పారు. పోలీసు డిపార్ట్ మెంట్ లో నిబద్ధతకు కట్టుబడి పని చేయడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. తన వృత్తిలో న్యాయ పథంలో నడిచి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. సేవకు శిరోమణిగా, పట్టుదలకు



ప్రతిరూపంగా నిస్వార్థంగా సేవ చేసిన ఘనత విటలేశ్వర్ దే అని చెప్పారు. పోలీసు ఖాకీలో గౌరవం నింపారని తెలిపారు. విశ్రాంత జీవితాన్ని కూడా ప్రజా సేవ కోసం వెచ్చించాలనుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు.అనంతరం ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూబీ విఠలేశ్వర రావు కి పదవీ విరమణ అనేది వారి వృత్తికి మాత్రమే కానీ ఆయనకు కాదు అయన వృత్తికి రిటైర్మెంట్ ఇవ్వకమునుపే ప్రవృత్తిని ఎంచుకొన్నారు. అయన ప్రవృత్తి ఆధ్యాత్మికత ఇకనుండి అయన చాలా బిజీ గా ఆధ్యాత్మిక పనులలో ఉన్నత శిఖరాలు చేరాలని కోరుకుంటూ ఆయనకు ఆధ్యాత్మిక శక్తి ని ఇవ్వాలని ఆ దేవుని కోరుకుంటూ, ఆయనకు పుస్తకాలు బహూకరించారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ నారాయణ, సిఐడి డిఎస్పి లక్ష్మయ్య, పట్టణ సీఐ రాంబాబు, తదితర పోలీస్ అధికారులు, అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు, నరాల శెట్టి ప్రకాష్ రావు, లాయర్ వినుకోట సత్యప్రసాద్, కాకి రమేష్, కొటికలపూడి సురేష్, జనసేన నాయకులు, వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# భరతమాత ముద్దుబిడ్డ వీర జవాన్ మురళి నాయక్ అవార్డు ఫంక్షన్ లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్

ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తెల్లూరి చిన్న ఏసు... తల్లాడ జూన్ 1 (నిజం చెప్తాం) ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వందే భారత్ అమర వీర జవాన్ అవార్డు ఫంక్షన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తెల్లూరి చిన్న ఏసు భరతమాత ముద్దుబిడ్డ అమర వీర జవాన్ మురళి నాయక్ దేశం పట్ల ప్రజల పట్ల వీరమరణం పొందటం జరిగింది ఆ యొక్క పోరాట వీరుల కొరకు వీర జవాన్ల కొరకు భారతదేశంలో ప్రతి ఒక్కరూ యొక్క వీర జవాన్లను గుర్తుంచుకొని వారి పట్ల సంతాపం తెలియజేస్తూ నివాళు లర్పించుతూ చేయాలని కోరుచు ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టమందు వీర జవాన్ మురళి నాయక్ అవార్డు ఫంక్షన్ చేయడం జరిగినది యొక్క ఫంక్షన్ హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ చిన్న యేసు వీర జవాన్ మురళి నాయక్ నివాళులర్పిస్తూ సంతాపం తెలియజేయడం జరిగింది



# ఏపీలో టీచర్ ఉద్యోగాలకు తీవ్ర పోటీ...

రాష్ట్రంలో చాలా కాలం తర్వాత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ఉద్యోగాలకు అభ్యర్థుల నుంచి విపరీతమైన పోటీ నెలకొంది. మొత్తం 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌కు విశేష స్పందన లభించింది. ఈ పోస్టుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు మొత్తం 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. దీన్ని బట్టి చూస్తే, సగటున ఒక్కో ఉపాధ్యాయ పోస్టుకు 35.33 మంది పోటీ పడుతున్నట్లు స్పష్టమవుతోంది.ముఖ్యంగా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టుకు సగటున 25 మంది, స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు 28 మంది చొప్పున పోటీ పడుతుండగా, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) పోస్టులకు పోటీ తీవ్రస్థాయిలో ఉంది. ఒక్కో పీజీటీ పోస్టు కోసం ఏకంగా 152 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ నేపథ్యంలో, డీఎస్సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈ నెల 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన హాల్‌టికెట్లను శనివారం (మే 31) అభ్యర్థులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ పరీక్షల కోసం ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాలైన హైదరాబాద్, చెన్నై, బరంపురం, బెంగళూరు నగరాల్లో కలిపి మొత్తం 150 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు.

# రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల మండలం జిల్లాలమూడి గ్రామంలో రేషన్ షాపులో సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో డి.యస్.ఓ. విలియమ్స్, తాసిల్దార్ సలీమా, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఫణి కుమార్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు గండికోట పోతురాజు , నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

